నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 21 । ఏప్రిల్ 2024 । పేజీలు : 8

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అర్చకులు



2 లో




# సోషల్ వార్....!

ప్రచారంలో నయా ట్రెండ్

సోషల్ మీడియాను ప్రచారస్త్రంగా ఉప యోగించుకుంటున్న పార్టీలు

ఎన్నికల వేళ పోటా పోటీగా పోస్టింగ్లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: లోక సభ ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీలు నయా ట్రెండ్ ఫాలో అవుతు న్నాయి. ఓటర్లలో ఎక్కువ మందికి స్మార్ట్ ఫోన్ లు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పార్టీలు , అభ్యర్థులు సోషల్ మీడియాను ప్రచారస్త్రంగా వాడుకోవడం పై దృష్టి సారించారు. అంతే కాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా ట్రెండ్ మంచి ఫలితాలు ఇచ్చింది. తాజాగా ఎంపి ఎన్నికల్లోనూ ఆయా పార్టీలు, అభ్యర్థులు సోషల్ మీడియాను వాడేస్తున్నారు. ఇందు కోసం ఫేస్బుక్, వాట్సప్ , యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్ల కు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి కే నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో అభ్యర్థులు సోషల్ మీడియా ప్రచారానికి మరింత పదును పెడుతున్నారు. సోషల్ మీడి యా ప్రభావం కొన్ని సందర్భాల్లో ప్రజలు ఎవర్ని ఎన్నుకోవాలో నిర్ణయించే స్థాయికి చేరుకుందనే భావన తో పార్టీలు ఎన్నికల మిగతా 2లో..

### 24న సీఎం బహిరంగ సభ

బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం



8 లో

# ప్రభుత్వాన్ని రద్దు చేస్తావా

ఆగస్టు 15న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే

జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు

బిల్లులు రాకపోతే ఆఫీసులో కూర్చొని బిల్లులు ఇప్పిస్తా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

### పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

హనుమకొండ సూర్య ప్రతినిధి ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా శనివారం సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వ్యయ పరిశీలకులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో పరకాల నడికూడ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



పరకాల, ఏప్రిల్ 20, సూర్య న్యూస్: పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ కేడర్ రోజు రోజుకి ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు పరకాల,నడికూడా మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా ₹పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు నడికుడ మండలం నుండి పర్నెం తిరుపతి రెడ్డి ,బొల్లె భిక్షపతి ,పెండ్యాల విక్రమ్ రెడ్డి ,దార్న చంద్రమౌళిఅల్లె సంతోష్ ,చిగురు మామిడి రాజ్ కుమార్ చెలుమల్ల ప్రశాంత్ , పంజాల సారంగపాణి అదేవిధంగా పరకాల మండలం నుండి బొజ్జం రమేష్ ,బొజ్జం రజిత ,బయ్యా రాజేందర్ ,బొజ్జం రవీందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి , పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, నడికూడా మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్హల్ రావు , మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ వార్....!

మొదటి పేజీ తరువాయి..

అస్త్రంగా దృష్టి సారంచారు.

ప్రచారంలో నయా ట్రెండ్

పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర ప్రచార పద్ధతుల కంటే సోషల్ మీడియానే ప్రధాన వేదికగా చేసుకొని ప్రచారం కొనసాగించడానికి పార్టీలు, అభ్యర్థులు రంగంలోకి దిగారు. అభ్యర్థులు తమ బలబాలాలతో పాటు ప్రత్యర్థుల బలహీనతలనుప్రచార మాధ్య మాల ద్వారా ఓటర్ల ను చేరవేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడం , అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా అభ్యర్థి గ్రామ గ్రామానికి వెళ్లి ఓటర్లను కలిసే సమ యం లేకపోవడంతో సోషల్ మీడియా ను విస్తృతంగా వినియోగించుకోవడం పై దృష్టి సారించారు. ఇందుకోసం ఆయా ముఖ్య నేతలకు , యూత్ నేతలకు ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నారు. వాట్సప్ గ్రూప్‌లో యాడ్ కావడం తో పాటు ప్రచారానికి పోస్టింగ్‌లు పెట్టుతున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడం తో సోషల్ మీడియా ప్రచారం పై పార్టీ లు, నేతలు మరింత దృష్టి సారిస్తున్నారు. అభ్యర్థి రోజు వారి ప్రచార షెడ్యూల్ , ప్రచారం ఇచ్చే ఉపన్యాసాలు, ఇతర ముఖ్య అంశాల ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ముఖ్య నేతల పుట్టి రోజు, వేడుకలు, పండుగల సమయంలో అభ్యర్థులు శుభాకాంక్షలు మెసెజ్లు ఓటర్ల కు పంపిస్తున్నారు.

### ప్రచారస్త్రంగా వాడుకుంటున్న పార్టీలు...

సోషల్ మీడియాను పార్టీలు ప్రచారస్త్రంగా వాడుకుంటున్నాయి. ఓటర్లలో ఎక్కువ మంది కి స్మార్ట్ ఫోన్ లు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పార్టీలు అభ్యర్థులు తమ పార్టీ, గుర్తు గెలిపిస్తే చేసే సేవలు, అభివృద్ధి పనులు వగైరా వంటివి పోస్టింగ్‌ల రూపంలో పంపిస్తున్నారు. కొత్త గా వాట్సాప్ గ్రూప్లు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ స్థాయి, వార్డు సాయి, కుల సంఘాలు, యువజన సంఘాలు, పరపతి సంఘాలు మహిళా సంఘాలు ఇలా పలు రకాల వాట్సాప్ గ్రూప్లలో నమోదై ఒకే సారి మెసేజ్లు పంపిస్తున్నారు.అంతేకాకుండా పార్టీల ప్రచారాలు నేరుగా లైవ్ ఇస్తున్నారు. యూట్యూబ్, ఫేస్బుక్‌లలో లైవ్ ప్రచారం ఇస్తున్నారు. టీవీలో వచ్చే సమాయాని కంటే ముందుగానే లైవ్‌లో వచ్చేటట్లు చూస్తున్నారు. అభ్యర్థుల ప్రసంగాలు లైవ్‌లో ప్రసారం చేస్తున్నారు. ఓటర్ల ను ప్రభావితం చేసేలా తమ పార్టీకి అనుకూలమైన వీడియోలు, పోస్టింగ్లు తయారు చేసుకుంటున్నారు. అందుకే రాజకీయ పార్టీలు ఈ సరికొత్త వేదికను ప్రధాన ఎన్నికల అస్త్రంగా అందిపుచ్చుకుంటున్నాయి.

## ఆగస్టు 15న ఇచ్చిన హామిలు నెరవేర్చకపోతే

# ప్రభుత్వాన్ని రద్దు చేస్తావా

పరకాల, ఏప్రిల్ 20, సూర్య న్యూస్: అగస్టు 15 న ఇచ్చిన హామిలను నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని రద్దు చేస్తావా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాల్ చేశారు. శనివారం పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన ఐటి కంపెనీలు నేడు వెళ్లి పోతున్నాయని రోజుకు 100 కోట్ల ఆదాయం నేడు 30 కోట్ల కు పడిపోయిందని చెప్పారు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని 6 నెలలో రాష్ట్రంలో మార్పులు వస్తాయ ని తెలిపారు. మన ఆస్తులు దెబ్బతిన్నాయని, కేసీఆర్ ప్రభుత్వం లో మన అస్తులు పెరిగితే ఇప్పుడు అమ్ముకుంటామంటే ఎవరు దొరకని పరిస్థతి ఉందని ప్రజలు వాపోతున్నారని చెప్పారు. కడియం నాలుగు సార్లు ఓడిపోయిన వ్యక్తి నన్ను విమర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి నాలుగు సార్లు ఓడితే నేను ఒక సారి మాత్రమే ఓడి పోయానని , నేను ఎంతో మంది ఎమ్మెల్యేలను, ఎంపిలను తయారు చేసినట్లు తెలిపారు. విశ్వాస ఘతాకుడిని తొక్కి పడేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు అన్నారు. కాళేశ్వరంలో మూడు ఫిల్లర్లు పోతే కాళేశ్వరం మొత్తం పోయిందని ప్రచారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి నాకు మెత్తం తెలుసు అన్నారు. బిల్లులు రాకపోతే



ఆఫీసులో కూర్చొని బిల్లులు ఇప్పిస్తానన్నారు. ఏవరు అధైర్య పడవద్దని మీ వెనుక మేము ఉంటామన్నారు. సమావేశంలో శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రె డ్డి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి తాటికొండ రాజయ్య , రాష్ట్ర నాయ కులు లింగంపల్లి కిషన్ రావు, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి దళిత ద్రోహి

పరకాల, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: కడియం శ్రీహరి దళిత ద్రోహి అని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని లలితా కన్షరెన్స్ హాల్‌లో మాజీ ఎమ్మెల్మే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. మొదటగా వరంగల్ పార్లమెంట్ భ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న తాడి కొండ రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి ఇటు దళితులు, పద్మశాలి, బైండ్ల జాతి ప్రజల ఆత్మ గౌరవం దెబ్బ తిస్తునడని అన్నారు. నా పని అంతా కడియం శ్రీహరిని రాజకీయంగా సమాధి చెయడమేనని చెప్పారు. నేను నిండా మునిగి ఉన్నా నన్ను ప్రజల్లో పల్చన చేసి ఇబ్బంది పెట్టినాడని పేర్కొన్నారు. నేను రోషం ఉన్న వాడని , తొడగొట్టి , మీసం తిప్పి సవాలు చేస్తున్న కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో నిలబడాలని సవాల్ చేశారు. కడియం శ్రీహరి పై మూడు సార్లు గెలిచినట్లు చెప్పారు. కేసిఆర్ నాకు దేవుడు నన్ను ఉప ముఖ్యమంత్రి చేసిండు కాని పెద్ద కుట్రదారుడు కడియం నా పై కుట్రలు చేసి పదివి, స్థానం లాక్కున్నాడని తెలిపారు. కడియంతో ఏ సీటు కైనా ఏ స్థానానికైనా నేను పోటీ కి సిద్ధమని సవాల్ చేశారు. కడియం శ్రీహరి తనను మానసిక బాధ, క్షభకు గరి చేయడమే కాకుండా కష్టాల్లోకి

**నా పని అంతా కడియం శ్రీహరిని రాజకీయంగా సమాధి చేయ డమే**

**మానసిక బాధకు, క్షోభకు గురి చేసిండు**

**దమ్ముంటే ధైర్యముంటే కడియం రాజీనామా చేయాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**

నెట్టాడన్నారు. నా కోస ఊపిరి ఉన్న సమయంలో దేవుడు కేసీఆర్ నుండి పిలుపు వచ్చిందని చెప్పారు. కడియం పెద్ద సారు , చిన్న సారు దగ్గర మూటలు తీసుకొని మోసం చేసినాడని తెలిపారు. కేసీఆర్ ను మోసం చేసిన కడియం కవ్యను ఓడించాలన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ తరపున బరిలో నిలిపిన సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరారు.

### మోసానికి, న్యాయానికి మధ్య జరుగుతున్న పోరాటం...

ఇది పార్టీల మధ్య పోరాటం కాదని మోసానికి , న్యాయానికి మధ్య జరుగుతున్న పోరాటమని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమావేశంలో పాల్గొన్న పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డబ్బుల సంచులతో పారి పోయిన వ్యక్తి కాంగ్రెస్ నుండి టికెట్ తెచ్చుకున్న వ్యక్తి కడియం శ్రీహరి అన్నారు. రేపు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కూడా



మోసం చేయడం ఖాయమన్నారు. పరకాల బిడ్డ దొమ్మడి సాంబయ్య కు టికెట్ రాకుండా చేశాడని దొమ్మడి కి టికెట్ వస్తే చూసి చూడనట్లు పోతామనుకున్నామన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. కడియం కావ్య ను చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. అనంతరం శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణా రెడ్డి, లింగం పల్లి కిషన్ రావు, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు మాట్లాడారు.సమావేశంలో పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపాంచాల రాయస్వామికి ఆదరణ కరువు

**గుర్తింపుకు నోచుకోని కాకతీయుల కాలం నాటి ఆలయం**

**మోహిని అవతారంలో పాంచాల రాయస్వామి**

**బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**ఈ నెల 24 వరకు జాతర**

**దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ పక్క గ్రామం**



గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య ,ఏప్రిల్ 20: వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని శాయంపేట హవేలి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ ఆది మహాలక్ష్మి సమేత శ్రీ పాంచాలరాయ స్వామి శ్రీకృష్ణ దేవస్థానము బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 24వ తేదీ వరకు జాతర జరగనున్నట్లు ఆలయ అర్చకులు రామ్మూర్తి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన హోమం, బలిహరణ ,మంగళ శాసనం, నిత్య హోమము, పూర్ణాహుతి ,కుంకుమార్చన జరుగుతాయని అన్నారు . 23వ తేదీన జాతర బండ్లు తిరుగుట ,మొక్కు బడులు స్వామి దర్శనాలు ఉంటాయని ,24వ తేదీన రథోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఆలయ ప్రాముఖ్యత..

1503 సంవత్సరంలో సీతాపతి రాజు చేసిన శాసనాల్లో 33 వ శ్లోకంలో పాంచాలరాయ స్వామి దేవాలయం గురించి ప్రస్తావించినట్లు ఉందని,అలాగే దుర్మార్గులచే చేతికి చిక్కిన (ద్రౌపది)పాంచాలిని కి అక్షయ వస్త్రములు ఇచ్చి రక్షించినటువంటి శ్రీకృష్ణుని అవతారమే పాంచాల రాయ స్వామిగా అవతరించాడని పురాణం చెప్తుంది. దుష్టులచే స్థానభ్రంశం అయిన ఈ ఆలయాన్ని చింతాకునాడు రాజు ఆలయాన్ని వైభవంగా పునప్రతిష్ఠించారని అన్నారు. అన్యమతస్తుల వల్ల ఈ ఆలయం ధ్వంసం అయిందని వైష్ణవ ఆలయాలను కూల్చేసి, శివాలయాలు మాత్రమే వైభవంగా ఉండేవని తెలిపారు. ధ్వంసం జరిగిన ఈ ఆలయాన్ని సీతాపతి రాజు తిరిగి ఆలయాన్ని పునర్నిర్మించినట్టు చరిత్రలో ఉందని అన్నారు.ఈ దేవాలయం నుండి వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ కు సొరంగ మార్గం ఉందని ,కాకతీయ రాజులు ఆ మార్గం ద్వారా వచ్చి పాంచాల రాయునికి పూజలు చేసి వెళ్లే వారిని అన్నారు. పాంచాలిని (ద్రౌపది )కాపాడడం తో శ్రీకృష్ణుడు పాంచాల రాయుడు గా అవతరించారని అన్నారు.ఇక్కడ ఉన్న ఏకశిల విగ్రహం చూస్తే ఎంతో రమణీయంగా, మహిమత్వాన్ని కలిగిస్తుంది. ఈ ఏకశిలా విగ్రహంలో శ్రీమహావిష్ణువు నాలుగు హస్తాలను కలిగి ఉండి ఒక్కో హస్తంలో శంఖం,చక్రం,గద, పద్మ ఉంటాయని, మకర తోరణంలో దశావతారాలైన మత్స్య ,పూర్ణ ,వరాహ, నరసింహ ,వామన, బలరామ, కృష్ణ ,బుద్ధ ,కల్కి




అవతారాలు దర్శనమిస్తాయి. స్వామివారి మరో ప్రత్యేకం ఆడ రూపంలో ఉండటం, పాంచాలి అంటే ఆడ అని, అందుకే పాంచాల రాయస్వామి గా వచ్చిందని అన్నారు. స్వామివారి కాళ్లకు పట్టీలు, మట్టెలు, తల వెనుక భాగంలో ఆడవారికి ఉన్నట్టు కొప్పు ఉంటుందని అన్నారు.

### ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి..
### ఎంపీటీసీ కాయిత భిక్షపతి



కాకతీయుల కాలంనాటి ఈ పురాతన ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.సరైన నిధులు,ఆదరణ లేక అభివృద్ధి జరగలేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.





# ఎన్నికల కంట్రోల్ రూంను పరిశీలించిన వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా



వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్( 20 ): వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న కంట్రోల్ రూమ్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధీరజ్ సింగా స్టాటిక్ సర్వే లెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాల లైవ్ స్ట్రీమింగ్ను పరిశీలించి కంట్రోల్ రూమ్ పనితీరును అడిగి తెలుసుకొని పలు సలహాలు, సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డీఏవీపీ, డీఐపిఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టివ్గా పని చేస్తుందని ఇదే విధంగా ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు కొనసాగించాలని, ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానళ్ళలో వచ్చే ఆయా రాజకీయ ప్రకటనలు, రాజకీయ ప్రచారాల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస్,జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, ఆయూబ్ అలీ,కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, సోషల్ మీడియా సభ్యులు విష్ణు రామకృష్ణ, రాజ్ కుమార్, లైజన్ ఆఫీసర్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు



# కోట గుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల సంపత్, స్వరూప దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన సంపత్ స్వరూప దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పంచముఖలో జోరుగా

# హనుమాన్ మాలదారణలు



గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య, ఏప్రిల్ 20:మండలం లోని వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ స్వాములు 41 రోజుల మండల దీక్షల కోసం పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయ అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ స్వాములకు మాలదారణ చేశారు.ఓ రామ శ్రీ రామ జయ జయ రామ..ఓ హనుమ శ్రీ హనుమ జయ జయ హనుమ అంటూ స్వాముల నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.స్వాములకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మెన్ సీతా ఆనంద్ సా ,కుమార్ సా లు ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మార్పీఎస్ పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి

# సమావేశాన్ని విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ



కాటారం, ఏప్రిల్ 20, మేజర్ సూర్య న్యూస్: ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ మాదిగ జాతి ని మోసం చేసిందని మూడు ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒక్కటి కూడా మాదిగ లకు కేటాయించలేదని అందుకు మాదిగ జాతిని సన్నద్ధం చేయడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు పెద్దపల్లి లోని ఆర్కే గార్డెన్ కి వస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కాటారం మండలంలో నివసిస్తున్న మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

## కౌన్సిలర్ ఎడ్ల మౌనిక, కరాటే శ్రీనివాస్



భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు భూపాలపల్లి మున్సిపాలిటీ 6వ వార్డు క్రిష్ణకాలని కౌన్సిలర్ ఎడ్ల మౌనిక ,కరాటే శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగముగా శనివారం మున్సిపల్ సిబ్బందిచే మంచి నీటి బోర్లకు మరమ్మత్తులు చేయించారు. అనంతరం పారిశుధ్య కార్మికులచే సైడ్ కాలువలు శుభ్రం చేయించడం జరిగిందని కౌన్సిలర్ మౌనిక, శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి




## జిల్లా స్వీప్ నోడల్ అధికారి జినుగు మరిఅన్న

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్20,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగం పై కళాజాత కార్యక్రమం.ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి డబ్బులకు సారాకు చీర రవికలకు బర్రె గొర్రెలకు అమ్ముడు పోకుండా నిజాయితీగా ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా స్వీప్ నోడల్ అధికారి జినుగు మరిఅన్న రావడం జరిగింది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ రవీందర్ గౌడ కళాబృందం ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.




# దేశ ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించే అర్హత మీకు లేదు

## బిజెపి మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్

గూడూరు ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : దేశ ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించే అర్హత మీకు లేదన బిజెపి మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ అన్నారు శనివారం రోజు మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ లు మాట్లాడుతూ సురేందర్ మాట్లాడుతూనిన్న మ నరేంద్ర మోడీని విమర్శించడం దయ్యాలు వేదాలు వర్ణించడంగా ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిమోడీ, బోడి, కేడిఅని మాట్లాడడం సమాజాన్ని అవమానపరిచినట్లుగా మాట్లాడారని నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డి గారికి లేదనిరేవంత్ రెడ్డి గారి లాగా పార్టీలు మారి, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులలో జైలుకుపోయి, పైసలు పెట్టి పదవులు కొనుక్కోలేదకష్టపడి నరేంద్ర మోడీ బాల్యం నుంచి తన జీవితాన్ని దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం, రాజకీయాలలో ఒక మార్పు కోసం ,పని చేస్తున్న గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అనీ ప్రపంచం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తూ ఒక ఆదర్శ పురుషుడు అని భావిస్తున్న తరుణంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అందితే జుట్టు అందకపోతే కాళ్ళు అన్న మాదిరిగా రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి గారికి సవాల్ చేస్తున్నాం. ఇప్పుడు జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో మీ ఇండియా కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదు అనీమీకు చిత్తశుద్ధి ఉంటే అభ్యర్థి ఎవరో ప్రకటించాలని మానుకోటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి భయంతో



బిజెపిని నరేంద్ర మోడీ ని రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని . ప్రజలందరూ రేవంత్ రెడ్డి మాటలకు తగిన గుణపాఠం చెప్తారని మీ భాష ,మీ వ్యాస పద్ధతిలోనే, మే 13న జరిగే పోలింగ్ రోజున కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో ప్రజలందరూ పాతాళంలోకి తొక్కుతారని అన్నారు రాజకీయాల్లో నైతిక విలువలతో, మాట్లాడాలని సమాజం గౌరవించేలా మాట్లాడాలి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీశైలం, బత్తుల లక్ష్మణ్ ,పడాల నాగరాజు ,గడీల నాగరాజు, దోసపాటి శ్రీనివాస్, వెంకన్న, వాంకుడోత్ రమేష్, బాలకురి సంపత్ ,కోరే అనిల్, చంద్రశేఖర్, సాయి కుమార్, సంతోష్, సందీప్, ఇనుముల శ్రావణ్, మెరుగు మల్లయ్య, సాయిబాబా, ఐలయ్య ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ రవాణా జరుగకుండా చూడాలి

## ఎక్స్పెండించర్ అబ్జర్వర్ ఎ. దిలిబన్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 20,మేజర్ న్యూస్(సూర్య): ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎ. దిలీబన్ (ఐ ఆర్ ఎస్ )శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డివో ,ఎసిపి,పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ఎక్సైజ్ శాఖ వివిధ రకాల ఎన్నికల పర్యవేక్షణ టీమ్ లతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోఎక్సైజ్ శాఖ వారు మద్యం నియంత్రణ మీద దృష్టికి ఉంచాలని ఎట్టి పరిస్థితిలో మద్యం అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన వీడియో సరవలెన్స్ ,స్టాటిక్ సరవలన్స్, వీడియో వ్యూఇంగ్ టీములు, చెక్ పోస్ట్ వారు నగదు సరఫరా మద్యం సరఫరా మీద తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా అక్రమ మద్యం గాని నగదు గాని దొరికితే తక్షణమే సీజ్ చేయాలని, ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సమావేశాలు జరిగినట్లయితే ఆ సమావేశాలకు సంబంధించిన ఎక్స్పెండిచర్లను గుర్తించాలన్నారు. సమావేశాలు, ర్యాలీలు ఇతరత్రా ఎన్నికల కార్యక్రమాలలో మోడల్ కోడ్ ఉల్లంఘన జరిగినట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ




కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న,ఏసీపీ భీమ్ శర్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,సీఐ ముస్కరాజు,ఎక్సైజ్ సీఐ భాస్కర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ గెలుపుకై తొర్రూర్‌లో సన్నాహక సమావేశం

**ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి**

**పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన**



తొర్రూర్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహిస్తుంది. దానిలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రేవూరి ప్రకాష్ రెడ్డి సమావేశంలో నాయకులను కార్యకర్తలను కోరినారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ అనుమల ఝూన్సీ



రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు మహిళ యువత పాల్గొన్న సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లు నిధులతో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నీళ్లను మహారాష్ట్రకు ఆంధ్రకు పంచి తెలంగాణను ఆగం చేసిండని కాళేశ్వరం కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఉద్యోగస్తులు యువత మహిళలను తెలంగాణ ప్రజానీకాన్ని కాపాడక తన కుటుంబానిక ఒకరికి నీళ్ల మీద ఒకరికి లిక్కర్ మీద ఒకరికి అభివృద్ధి పనుల కమిషన్ల మీద పంచుకోండి అని తన కుటుంబాన్ని బాగు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల కుటుంబాలను అప్పుల పాలు చేసి రాష్ట్ర ఖజానాకు దివాలా తీయించి తెలంగాణ ప్రజలను పూచి కత్తు గా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండని రేవుల ప్రకాష్ రెడ్డి దుయ్యబట్టారు. బిజెపి తెలంగాణ రాష్ట్రానికి ఒక జాతీయ హోదా ప్రాజెక్టు గానీ తెలంగాణ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మొండిచేయి చూపిందని రైతులకు నల్ల చట్టాలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసింది నరేంద్ర మోడీ అని అన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి ఆ డబ్బులు పంచుతానని ఈరోజు వరకు ఆ డబ్బులు తేలేదు దేశ ప్రజలకు పంచింది లేదు అని అన్నారు.. ఈ పార్లమెంట్ ఎన్నికలలో భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇచ్చి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని భారతదేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 తర్వాత రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ పగటి కళలు కంటున్నారని ప్రభుత్వం పడిపోతుందని అన్నందుకే టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో నాయకులను చేర్చుకుంటున్నామని అన్నారు. టిఆర్ఎస్ లో కేసీఆర్ కుటుంబం తప్ప ఏ ఒక్క ఎమ్మెల్యే ఏ ఒక్క కార్యకర్త మిగలరని మిగిలిన భారతీయ జనతా పార్టీకి పంపిస్తారని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నామని అన్నారు. పాలకుర్తిలో అసెంబ్లీ ఎన్నికలలో 46వేల మెజారిటీ వచ్చిందని పార్లమెంట్ ఎన్నికలలో 60 వేల మెజారిటీ వస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎవరి ప్రియారిటీ వాళ్లకే ఉంటుందని అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరినారు. ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు తథ్యమని అత్యధికమెజారిటీ కోసం ప్రయత్నం అని అన్నారు. కడియం కావ్యను గెలిపించి భారత ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీని చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని 24 వ తారీకు వరంగల్ లో జరిగే మీటింగ్ కి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని అన్నారు. రేవంత్ రెడ్డి మీటింగ్ కు పాలకుర్తి నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని రేవూరి.. ప్రకాష్ రెడ్డి, మామిడాల యశస్వి రెడ్డి, హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి కోరినారు. కడియం కావ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

## రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు



దుగ్గొండి/ నర్సంపేట : ఏప్రిల్ 20 : మేజర్ న్యూస్ (సూర్య ) : దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి కందుల రామచంద్రయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమారులు ఐలయ్య గౌడ్,కుమారస్వామి గౌడ్,రమేష్ గౌడ్ లతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన రమేష్ గౌడ్, అధ్వర్యంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునూరి నరేష్ గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరెల్లి ప్రకాష్ గౌడ్, కక్కెర్ల సుభాష్ గౌడ్,ముత్యాల చంద్రమౌళి గౌడ్,కందుల పవన్ గౌడ్,సంవర్షన్ గౌడ్,నితిన్ గౌడ్,సిద్ధార్థ గౌడ్ లు పాల్గొన్నారు.

## మాను'కోట' పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**సీఎం సభతో ఎంపీ విజయం ఖాయం అయిపోయింది**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి నాగరాజు**



డోర్నకల్ ఏప్రిల్ 20: మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జనజాతర సభతోనే మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి బలరాం నాయక్ విజయం దాదాపు ఖాయమైపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మావిడి నాగరాజు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని ఆ గాలికి బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు నిలవలేవని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ఎంపీగా ఉన్నప్పుడు డోర్నకల్ నియోజకవర్గానికి రైల్వేపరంగా డోర్నకల్ కు ఏమి చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు.. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి వెళ్లేందుకు కనీసం పద్మావతి ఎక్స్ ప్రెస్ డోర్నకల్ లో హాల్టింగ్ సౌకర్యం కల్పించలేకపోయిందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితకు డోర్నకల్ మండలంలో ఓట్లు పడవని జోస్యం చెప్పారు.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఈ ఎన్నికల్లో ప్రతితండా,ప్రతి గ్రామం విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ఎనలేని కృషి చేస్తున్నాడని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం నుండే పార్లమెంట్ అభ్యర్థికి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన తరువాత ప్రజల్లో విశేష స్పందన లభించిందని దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం రాహుల్ గాంధీ ఎనలేని కృషి చేస్తున్నాడని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిత్రపక్షాల సహకారంతో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ బాధ్యతలను చేపట్టడం ఖాయమని తెలిపారు.డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు డోర్నకల్ మండలం పై పూర్తి అవగాహన ఉందని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు



## ఘనంగా ఈసిసిఈడే

**విద్యార్థులకు పునాది అంగన్వాడి కేంద్రాలు**

**సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి**

మరిపెడ,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు,పాటలు,అందిస్తూ భవిష్యత్తులో గట్టి పునాదులుగా అంగన్వాడి కేంద్రాలు నిలుస్తున్నాయని మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో హౌసింగ్ బోర్డు,రాముతండా, సేవానగర్,గమ్యతండా, మైనార్టీ కాలనీ,అంగన్వాడి సెంటర్లు సంయుక్తంగా ఈసీసీఈ డే ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పర్యవేక్షించేందుకు మరపెడ సెక్టార్ సూపర్వైజర్ వి.రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఆట,పాటలతో చదువులు నేర్పించి గ్రాడ్యుయేషన్ పట్టా అంద చేసి ప్రమరీ స్కూలుకు పంపించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం తోనే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటిస్తూ అంగన్వాడి కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కారంపూడి శ్రీమతి, జె.ఉమారాణి ,యం.రజిని,ఎల్ విజయలక్ష్మి,శారద,ఎండి హలీమా ,హెల్పర్లు మాధవి, సునీత,సాలమ్మ ,అరుణ ,చోటి ,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వంలోనే ప్రజలు సుభిక్షం

**కాంగ్రెస్ వచ్చే కరెంట్ పోవుడాయే**

**మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు**

**చచ్చేదాక ప్రజా జీవితంలోనే ఉంటా**

**నియోజకవర్గం అభివృద్ధికి వచ్చిన పనులు చేయండి**

**ఆర్ఓఎఫ్ఆర్ రైతుల భూములలో వెయ్యి బోర్లు వేపించాం**

**ప్రజలకొరకు ప్రశ్నించే గొంతునవుత**

**మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి**

**బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎం కవిత**



ఖానాపూర్ ఏప్రిల్ 20, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని రంగా రెడ్డి ఫంక్షన్సన్నాహక సమావేశంల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాబ్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకు మద్దతుగా ఖానాపూర్ మండల పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి కూడా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు మళ్లీ మహబూబాబాబ్ లో గెలిచేది మాలోత్ కవితనే, అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీని కానీ, మా కార్యకర్తలను కానీ ఏమైనా అంటే ఉరుకోము. డిసెంబర్ అసెంబ్లీ ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ఒక డ్రామా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల కోసం మళ్లీ కొత్త డ్రామా లోకల్ బాడీ ఎన్నికలు వస్తే మళ్లీ కొత్త డ్రామా వేస్తారు. ఒకప్పుడు కేసీఆర్ పాలనలో తెలంగాణ వ్యవసాయం ఎట్లడుండే? ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఎట్లయింది? పాకాల ప్రాజెక్ట్ ఒక భూటకం అన్నారు. మరి ఎందుకు అక్కడికి వెళ్లి ఫొటోలు దిగుతున్నారు? నేను ప్రతిపక్షంలో ఉంటే చాలా ప్రమాదం. దాని తట్టుకోవడం చాలా కష్టం.ఏ మార్పు కోరి, ఆ 6 గ్యారెంటీల కోసం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారో అవన్నీ జరుగుతాయని మీరు నమ్ముతున్నారా? మళ్లీ కేసీఆర్ ఈ రాష్ట్రానికి దిక్కు. అందుకే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాలోత్ కవితనే గెలిపించాలని కోరుతున్నానుఅని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ నా మహబూబాబాబ్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పెద్దన్న అంటే నాకు చాలా అభిమానం.వారు ఓడిపోవడం చాలా బాధగా ఉంది.ఏ వర్గ జనంనికి ఎం కావాలో, నియోజవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో బాగా తెలిసిన వ్యక్తి పెద్దన్న కానీ రాష్ట్ర ప్రజలకు మార్పు అనే ఆలోచన ఎందుకు వచ్చిందో తెలియదు కానీ ఏ మార్పును కోరి నమ్మి ఓట్లు వేశారో ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుంది? ఎదో అనుకుంటే, ఎదో అయ్యిందని జనాలు వాపోతున్నారు.నిజమైన అభివృద్ధి అంటే ఒక్క బిఆర్ఎస్ తోనే సాధ్యం.కావున కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో ఒడిసిమస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి , ఎంపిపి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు,వెంకటరాంనర్సయ్య జెడ్పిటిసి,ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు







## అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీ స్థాయిలో ఆదివాసీ

### చేయూత అందించిన గ్రామవాసి మరియు మిత్ర బృందం

ఖానాపూర్ ఏప్రిల్ 20, సూర్య న్యూస్ : వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం ఏజెన్సీ గ్రామం ఐనటువంటి మంగలవారిపేట నుండి నిరుపేద కుటుంబానికి చెందిన కంగల నరేష్ జాతీయ స్థాయి లాంగ్ జంప్,ఆర్డిల్స్ లోని 2వ స్థానంలో గెలుపొంది అంతర్జాతీయ స్థాయిలో జరగపోయే అథ్లెటిక పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. నరేష్ నిరుపేద కుటుంబానికి చెందడం వలన దాతల కోసం ఎదురుచూసే క్రమంలో గ్రామంలోని గొంది నాగేశ్వర రావు,గొంది అశోక్ సహకారంతో హైద్రాబాద్ లో స్థిరపడిన గ్రామవాసి లోకసాని రజినీకాంత్ రెడ్డి కి సమాచారం అందించడముతో హైదరాబాద్ లోని తన నివాసానికి పిలిపించుకుని సన్మానించి రజినీకాంత్ రెడ్డి మరియు వారి మిత్రబృందం ఆర్థిక సహాయం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవేని రమేష్, దేశగాని సత్య(సతీష్), శ్రీనివాస్, రాంబాబు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గిరిజన గురుకుల ఉపాధ్యాయుడికి విద్యా విభాగంలో డాక్టరేట్



గూడూరు ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ పరిశోధకుడు, గిరిజన గురుకుల సొసైటీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా దామరవంచ గురుకులంలో టీజీటి మాథ్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న హట్కర్ బాలాజీ కి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ .ఎమ్ రాములు విద్యా విభాగంలో శుక్రవారం డాక్టరేట్ ప్రకటించారు.' ఏ కంపరేటివ్ స్టడీ అమాంగ్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ హైయర్ సెకండరీ స్టూడెంట్స్ ఇన్ దేయిర్ కెరిర్ అవర్నేస్ అండ్ అకాడమిక్ మోటివేషన్ అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ప్రొఫెసర్ డి. బలరాములు పర్యవేక్షణలో సిద్ధాంత పరిశోధన పూర్తిచేశారు, ఖమ్మం జిల్లా, కామేపల్లిమండలం గోవిందరాల గ్రామానికి చెందిన హట్కర్ బాలాజీ 2018 సం.వరకు ప్రసిద్ధి గాంచిన భద్రాది కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ఉపాధ్యాయ విద్యా కళాశాల బీఈడీ భద్రాచలంలో మాథ్స్ పెడగాజీ లో అధ్యాపకుడిగా సేవలు అందించి మంచి పేరు సంపాదించారు.అనంతరం 2018లో గురుకుల నియామక పరీక్షలో టీజీటి మాథ్స్ లో ఉద్యోగం రావడంతో వెళ్ళిపోయారు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే 2019 సంవత్సరంలో మైసూర్ లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్ లో ₹గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశం పైన పరిశోధన చేసి పూర్తి చేయడం జరిగింది. దానితోపాటు గిరిజన గురుకులాల నాటి కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రస్తుత టి ఎస్ పి ఎస్ సి డాక్టర్ నవీన్ నికోలాస్ లా ఆదేశాల మేరకు పూర్తి చేయడం జరిగింది. దీంతో గిరిజన గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ చేసి డాక్టరేట్ పట్టాను పొందినందుకు బాలాజీ కి గిరిజన గురుకుల సొసైటీ ఉద్యోగులు అభినందించారు. గిరిజన గురుకులంలోనే విద్యాభ్యాసం చేసి గిరిజన గురుకులంలోనే ఉద్యోగం రావడంతో పాటు గిరిజన గురుకులంలోనే ఉద్యోగం చేస్తూ డాక్టర్ పట్టాను పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని బాలాజీ తెలిపారు. గిరిజన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడమే నా లక్ష్యం అని,వాళ్లకు నా సేవలను వినియోగిస్తాను అని ఈ సందర్భంలో తన ఆలోచనను పంచుకున్నారు.విద్యా విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసేందుకు సహకరించిన మెంటర్ ప్రొఫెసర్ డి. బలరాములు గారికి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ఆచార్యులకు,గురువులకు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, దామరవంచ గురుకుల కళాశాల పాఠశాల ఉపాధ్యాయ బృందానికి డా.హత్కర్ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బస్మాసురా హస్తాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ పార్టీ



## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, టౌన్, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రిసత్యవతి రాథోడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందిని రేవంత్ రెడ్డి మాటలు అన్ని అబద్ధపు మాటలని, అబద్ధపు హామీలని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకున్నారనే దానికి నిన్నటి సభ ఒక పెద్ద ఉదాహరణగా చెప్పొచ్చు అన్నారు. గెలిచిన నాలుగు నెలల తర్వాతకి మన జిల్లా కు వస్తున్నాడని ఏం మేలు చేస్తారో ఎంత అభివృద్ధి చేస్తారో అని చెప్పి చాలా గొప్పగా ఆశగా ఎదురు చూసామని, కానీ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన బస్మాసురా హస్తాన్ని చూపించి ప్రజలకు తీవ్రమైన నిరాశ స్పృహన్ని కలిగించారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి గంటన్నరకు పైన అయినా కూడా సభ ఖాళీగా ఉండడం ఇదే చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అదేవిధంగా రేపు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడో స్థానానికి పడిపోవడం ఖాయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితం కూడా మానుకోట మీటింగ్ లాగానే ఉండబోతుందని కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు అన్నారు.గత ప్రభుత్వానికి తిట్టడం తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందని చెప్పడంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ గాని రేవంత్ రెడ్డి గాని పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. కొంతమంది పార్టీకి ద్రోహం చేస్తున్నారని తల్లీ పాలు తాగి తల్లి రొమ్మును గుద్దినట్టు ఇవాళ పార్టీలను మరి ద్రోహం చేస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మా అభ్యర్థి మాలోత్ కవిత నామినేషన్ 23 వ తారీకు 10 గంటలకు ఇదే మహబూబాబాద్ కలెక్టరేట్లో మా పార్టీ అభ్యర్థి మానుకోట నియోజకవర్గం ఆడబిడ్డగా నామినేషన్ వేయబోతున్నారనిప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్ధపు మాటలను ప్రజల ముందు మా పార్టీ పెట్టి ఓట్లును అడుగుతామన్నారు అనంతరం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ చాప దిగి గంటన్నరకు పైగా ముఖ్యమంత్రి బస్సులో వేచి ఉన్న ముఖ్యమంత్రిని చూసి ప్రజలే ముక్కునా వేలు వేసుకునే పరిస్థితి వచ్చిందిని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పంటలు, రిజర్వాయిలు, కాలువలు ఎండిపోతుంటే ఆ కరువును తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రిజర్వాయర్లకు పంటలకు కాలువలకు నీరు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో నిల్చుంటున్న మీ ఇంటి ఆడబిడ్డగా మాలత్ కవిత అభ్యర్థుని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి పనులను మా ప్రభుత్వం చేసిందని, దాని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ సహకరించాలని భారీ మెజారిటీతో మన ఆడబిడ్డని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నినేన్ని వెంకన్న, మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, కౌన్సిలర్లు ఎడ్ల వేణు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.



## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ట్రావెల్ బస్సు పల్సర్ బైక్ డి ఇద్దరు మృతి

తొర్రూర్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం మాటేడు గ్రామ శివారు బొడ్లాడ గ్రామ స్టేజి సమీపంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై పెండ్లి ట్రావెల్ బస్ ,పల్సర్ బైక్, ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినారు. మృతులు చిన్నకోడూరు మండలం గుండం రాజ పల్లి గ్రామానికి చెందిన జక్కుల హరీష్ 28 సంవత్సరాలు,అతని నాలుగు సంవత్సరాల కుమారుడుగా గుర్తించినారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు. కొర్స నర్సింహా మూర్తి

### ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్ట్ నీళ్లు వృధా అయ్యాయి



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 20మెజెర్ న్యూస్ సూర్య : పాలెం వాగు ప్రాజెక్ట్ ను నమ్ముకొని రైతులు వేసిన వందలాది ఎకరాల వరి పంటలతో పాటు, మిర్చి, మొక్కజొన్న పంటలు కూడా ఎండి పోయాయి అని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి తెలియజేసారు. శనివారం అయన రైతుల తో పాటు బర్లగూడెం పంచాయతీ లోని వరి పంటలను పరిశీలించుట జరిగింది. పాలెం వాగు ప్రాజెక్ట్ నీళ్లు రాకపోవడం కారణంగానే చేతికొచ్చిన వరి పంటలు ఎండి పోయినట్లు రైతులు నర్సింహా మూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రక్కనే ప్రవహిస్తున్న గోదావరి నదీ జలాలు ఈ ప్రాంత రైతాంగానికి చుక్క నీరు కూడా ఉపయోగపడటం లేదన్నారు. ఈ ప్రాంత గోదావరి జలాలను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ ఈ ప్రాంత రైతాంగానికి పాలకులు తీవ్ర నష్టం చేస్తున్నారని అయన ఆరోపించారు. ఈ ప్రాంత రైతుల కోసం ఏర్పాటు చేసిన పాలెం వాగు ప్రాజెక్ట్ కూడా నిరూపయోగం గా మారిందన్నారు . సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నీళ్లను ఆదా చేయకుండా వేల క్యూ సెక్కుల నీళ్లు గోదావరిలో వృధాగా వదిలేశారని ఆయన ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా యాసంగి లో వేసిన రైతుల పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు అందుబాటులో ఉండడం లేదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి దశాబ్ద కాలం దాటుతున్న ఇంకా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కాలేదని అన్నారు. పదేళ్లు పాలించిన బారాసా పార్టీ ప్రాజెక్ట్ ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించు కోకపోవడం అన్యాయం అన్నారు. ఈ ప్రాంత అధికార, ప్రతిపక్ష పార్టీలు పాలెం వాగు ప్రాజెక్ట్ పైన ఎందుకు మాట్లాడడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన యాసంగి పంటలు కళ్ళ ముందే ఎండి పోవడం తో రైతులు కన్నీటి పర్యంతం అయినట్లు ఆయన తెలిపారు. యాసంగి లో వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని నర్సింహా మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే యాసంగిలో వరి పంటలు ఎండిపోయిన రైతుల బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమం లో రైతులు ఇర్ప బాబు, అట్టం శివ, చేలే బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.





## ఉద్దేశపూర్వకంగా నా పేరు లిస్టులో నుంచి తొలగించారు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

గూడూరు ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య ): ఉద్దేశపూర్వకంగానే తన పేరును లిస్టులో నుంచి తొలగించారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు శనివారం రోజు తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అధ్యక్షతన ఈనెల 19న కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర మహాసభలో స్టేజి పైకి ఆహ్వానించే 150 మంది ముఖ్య నాయకుల లిస్టులో తన పేరు లేదని ఉద్దేశపూర్వకంగానే గూడూరు కాంగ్రెస్ నాయకులు తన పేరు రాకుండా చేశారని తను 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్య నాయకులను ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ పార్టీని కాపాడుకుంటూ వచ్చానని అటువంటి తనను ఉద్దేశపూర్వకంగా లిస్టులో పేరు లేకుండా చేయడం తనను అవమానించినట్లేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శివ, వెంకన్న ఉపేందర్ ఖదీర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో రెండు దుడ్డెలు మృతి



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో శనివారం పిడుగు పాటుతో మారపాక కృష్ణమూర్తికి సంబంధించిన రెండు దుడ్డెలు మృతి చెందాయి.తాను నిరుపేద రైతునని తన జీవనాధారమైన దాదాపు ముప్పైవేల విలువగల దుడ్డెలు మృతి చెందాయని బాధితుడు వాపోయాడు. సంబంధిత అధికారులు స్పందించి తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

### 24న సీఎం బహిరంగ సభ

### బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: ఈనెల 24న కాజిపేట మండలం మడికొండ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో శనివారం బహిరంగ సభ స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. సభ ఏర్పాట్లపై నేతలతో చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా , సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. బహిరంగ సభ కు వరంగల్ పార్లమెంట్ నియోజకవ ర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కడియం శ్రీహరి కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలి




### డ్రైనేజీలో వ్యర్థాలు వేయకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి

### ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ జరగాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాలు నందు భూపాలపల్లి మున్సిపాలిటీలో పారి శుద్య కార్యక్రమాలు నిర్వహణపై మున్సిపల్, సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శాఖల మధ్య సమన్వయ లేకపోవడం వల్ల పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని అవాసాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత సంస్థదేనని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగకపోతే అట్టి వ్యర్థాలు మురుగు కాలువల్లో వేస్తుంటారని తద్వారా మురుగునీరు నిల్వలు పేరుకుపోతాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సోమవారం నుండి అన్ని వార్డుల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించి అన్ని వార్డులను తనిఖీ చేయాలని తెలిపారు. ఎక్కడైనా వ్యర్థాలు పేరుకు పోతే తక్షణమే నోటీస్ జారీ చేసి ఫైన్ విధించాలని ఆదేశించారు. రామప్ప కాలానికి వెళ్ళు మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయాయని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి,పొడి వ్యర్థాలు సేకరించాలని, నిరంతరాయంగా జరగకపోవడం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. వ్యర్థాలను ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని అన్నారు. దుకాణాల ముందర వ్యర్థాలు వేయొద్దని వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని ఆయన సూచించారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సింగరేణి అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ మండల కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులుగా గోపగాని శివక్రిష్ణ, గోల్కొండ నాగరాజు, లటికే రాజు, అల్లె నాగరాజు, ఉపాధ్యక్షులుగా కంచర్ల రాంబాబు, గుంటుక కిషోర్ పటేల్, బొజ్జం వేణు, తీగల నాగరాజు, బొమ్మ చంద్ర కిరణ్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా కాంపెల్లి శ్రీకాంత్, మేకల శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా, నంబుల రంజిత్, సెక్రెటరీలుగా మురహరి భా నుచందర్, మొలుగురి రమేష్, అరెపల్లి రమణ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ పాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, బుర్ర శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్, కోఆప్షన్ మెంబర్ రాజ్ మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

### చెన్నారావుపేట ఏపీఎం ముక్కెర ఈశ్వర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని చెన్నారావుపేట ఏపీఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు. శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య సహకారంతో వివిధ గ్రామాలలో ప్లాస్టిక్ నివారణ, నీటి పొదుపు ఆవశ్యకత పై పిడి డిఆర్డిఓ కౌసల్యా దేవి పిలుపు మేరకు మహిళా సంఘాలతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పెద్ద మొత్తంలో తగ్గించడానికి మహిళా సంఘాల సభ్యులు సహకరిస్తే సాధ్యమవుతుందన్నారు. రోజువారి వినియోగంలో నిత్యం వినియోగిస్తున్న తక్కువ మందం గల మైక్రాన్స్ తో కూడిన ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, మన ఆరోగ్యాల మీద చాలా ప్రభావం చూపుతుందన్నారు. ఆహార పదార్థాల వినియోగంలో అన్న పానీయాల విషయాలలో ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా మనకు తెలియకుండానే జీర్ణ కోశం లోకి చాలా సూక్ష్మ క్రీముల రూపంలో వెళ్ళిన ప్లాస్టిక్ అవశేషాలు రాబోయే రోజులలో క్యాన్సర్ కారకాలకు దారితీస్తున్నాయని మన ఆరోగ్యాల కోసం అయినా ప్లాస్టిక్ వినియోగమును తగ్గిస్తూ జాగ్రత్త పడవలసిన అవసరం ఉందన్నారు. పర్యావరణంలో కలవడం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదని, భూసారం కూడా దెబ్బతింటుందని అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో మహిళలందరూ కూడా ప్రతిన భూని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిందిగా కోరారు. చెన్నారావుపేటలో కటయ్య, ఉప్పరపల్లిలో శ్రీలత, అమీనాబాద్ లో మంజుల, పాపయ్యపేటలో సుజాత ల ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సభ్యులచే ఈ అంశాలపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. చిన్న సంఘాల సభ్యులు కూడా దీనిపైన అవగాహన కలిగి ప్లాస్టిక్ నివారణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో గ్రామ సంఘాల ప్రతినిధులు హంస స్వప్న, సుజాత, నాంపల్లి శిరీష, అనిత, వివోఏలు మంజుల, ఆమని, శరత్ బాబు, రమ, కోమల, జ్యోతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.